నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
గురువారం | జనవరి 4, 2024 | www.navatelangana.com

స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతాం

కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పేరుకుపోయిన సమస్యలను దశలవారీగా పరిష్కరించి స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు. బుధవారం మున్సిపాలిటీలోని 11, 24వ వార్డులో ప్రజాపాలన వార్డు సభల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, మురికి కాల్వల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీకి పెద్దవాగు పంప్ హౌస్ నుండి సురక్షితమైన మంచినీటిని ఈ నెలలోనే సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు. ఇంటెక్ వెల్ పైపులైన్ పనులు 95 శాతం పైన పూర్తైనట్లు తెలిపారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలని కమిషనర్ అంజయ్యను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తేవాలి

ఆసిఫాబాద్ : ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు భద్రాది కొత్తగూడెం జిల్లా కిన్నెరసానిలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటాలని గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఆర్.రమాదేవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ క్రీడ పాఠశాలలో ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా జోన్-4 క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతూ డిప్యూటీ డైరెక్టర్ జెండా ఊపి బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి క్రీడల్లో ట్రోఫీ కైవసం చేసుకోవాలని కోరారు. గిరిజన క్రీడా అధికారి బండ మీనారెడ్డి మాట్లాడుతూ అథ్లెటిక్స్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, ఆర్చరీ, టెన్నికాయిట్, చెస్, క్యారం అంశాలలో బాలికలు 124, బాలురు 124, 40 మంది ఎస్కార్ట్ వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు ఈ క్రీడోత్సవాల్లో పాల్గొననున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో ఉద్ధవ్, జీసీడీఓ శకుంతల, మంచిర్యాల జిల్లా గిరిజన క్రీడా అధికారి బండ జీవరత్నం, సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయుడు మధుసూదన్, పెటా సెక్రటరీ కృష్ణమూర్తి, లక్ష్మణ్, శిక్షకులు విద్యాసాగర్, అరవింద్ తిరుమల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాగొన్నారు.

కారులో నైరాశ్యం..!

- కాంగ్రెస్‌లోకి జడ్పీ, డీసీసీబీ చైర్మెన్లు
- లోక్‌సభ ఎన్నికల ముంగిట బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు
- ఇప్పటికే పలు మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మాణాలు
- హస్తం పార్టీ వైపు చూస్తున్న మెజార్టీ నాయకులు
- ఉమ్మడి జిల్లాలో ఆసక్తికరంగా మారిన రాజకీయాలు

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కారు పార్టీలో మొదలైన అలజడి తారా స్థాయికి చేరుకుంది. కీలక నాయకులు పార్టీని వీడి వెళ్లిపోవడంతో గులాబీ పార్టీలో నైరాశ్యం అలుముకుంది. ఎన్నికల్లో ఓటమి చెందిన కొన్ని రోజులకే స్థానిక ప్రజాప్రతినిధులు తిరుగుబాటు బావుట ఎగురవేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు మున్సిపాలిటీల్లో చైర్మెన్లు, వైస్ చైర్మెన్లపై అవిశ్వాస నోటీసులు అందించడం చర్చనీయాంశమైంది. కాగా ఏకంగా ఉమ్మడి జిల్లాలో కీలక పదవుల్లో ఉన్న వారు కూడా గులాబీ పార్టీని వీడాలని నిర్ణయించుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా ఆదిలాబాద్ జడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్దన్, ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, జైనథ్ జడ్పీటీసీ అరుంధతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇందులో డీసీసీబీ చైర్మెన్ కొన్ని రోజుల క్రితమే పార్టీకి రాజీనామా చేయగా.. జడ్పీ చైర్మెన్ బుధవారం రోజున పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్‌కు పంపించినట్లు తెలిసింది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న తిరుగులేని శక్తిగా ఎదిగిన బీఆర్ఎస్‌కు గడ్డుకాలం ఎదురవుతోంది. అధికారం కోల్పోయిన తర్వాత కీలక నాయకులు ఒక్కొక్కరు ఆ పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే ఎన్నికల్లో టికెట్ రాలేదనే కారణంగా మాజీ ఎమ్మెల్యేలు రేఖానాయక్, రాథోడ్‌బాపురావు గులాబీ పార్టీ నుంచి వెళ్లిపోగా.. అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీ మరింత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. తాజాగా ఉమ్మడి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి కొన్ని రోజుల క్రితం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఏండ్లుగా బీఆర్ఎస్‌లో కీలక నాయకుడిగా ఉన్న ఆయన కొన్నిరోజుల పాటు స్తబ్దుగా ఉండి తాజాగా కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకోవడం చర్చనీయాంశమైంది. మరోపక్క ఆదిలాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు రాథోడ్ జనార్దన్ సైతం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పటికే కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి కంది శ్రీనివాస్‌రెడ్డిని కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి నార్నూర్ జడ్పీటీసీగా గెలుపొంది ఛైర్మెన్ పదవిని పొందిన ఆయన తాజాగా బీఆర్ఎస్‌ను వీడటం చర్చనీయాంశమైంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఖానాపూర్ టికెట్ ఆశించినప్పటికీ ఆ పార్టీ అధిష్టానం పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో కొన్ని రోజుల నుంచి అసంతృప్తితో ఉన్న ఆయన తాజాగా పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.



ఉదయం హైదరాబాదు వెళ్లిన ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు జైనథ్ జడ్పీటీసీ అరుంధతి వెంకట్‌రెడ్డి సైతం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు.

బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు..!

ఉద్యమ కాలంలో ఓ వెలుగువెలిగిన గులాబీ పార్టీ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం పదేండ్ల పాటు అధికారంలో కొనసాగింది. 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో ఓడిపోయి రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయింది. అప్పటి నుంచి ఆ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీ నుంచి గెలిచిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు కొందరు గులాబీ గూటి నుంచి కాంగ్రెస్‌లో చేరిపోయారు. మరికొందరు అదే బాటలో పయనిస్తున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినా..లోక్‌సభ ఎన్నికల్లో సత్తాచాటాలని భావిస్తున్న బీఆర్ఎస్‌కు వరుస ఘటనలు ఎదురుకావడం ఆ పార్టీ శ్రేణులను అసంతృప్తికి గురిచేస్తున్నాయి. ఒకపక్క బుధవారం హైదరాబాదులో ఆదిలాబాద్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించడం.. మరోపక్క ఇదే రోజున కీలక ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామాలు రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోపక్క ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని పలు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మెన్లు, వైస్ చైర్మెన్లపై సొంత పార్టీ కౌన్సిలర్లే అవిశ్వాస నోటీసులు అందించడం..మరికొందరు కౌన్సిలర్లు ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరిపోవడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇలా వరుస పరిణామాలతో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరవుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ దినపత్రిక

- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు



నవతెలంగాణ - కాగజ్‌నగర్

నిరంతరం ప్రజా సమస్యలు ప్రచురించే దినపత్రిక నవతెలంగాణ అని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. బుధవారం పట్టణంలో నియోజకవర్గ నవతెలంగాణ పాత్రికేయులు, పార్టీ నాయకులతో కలిసి నవతెలంగాణ 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్రికలో ఉన్నది ఉన్నట్టుగా నిక్కచ్చిక వార్తలు రాసే ఏకైక పత్రిక నవతెలంగాణ అని తెలిపారు. ప్రతి నిత్యం ప్రజా సమస్యలను వెలికితీసి, నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ ముందుంటుందని అన్నారు. కార్మిక, కర్షక, రైతు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. గత ఏడాది చెడులను మరచి కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని కోరుతూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ ఆర్సీ ఇన్‌చార్జి తాళ్లపల్లి సురేందర్, డివిజన్ ఇన్‌చార్జి మన్నె యాదగిరి, పాత్రికేయులు కోడం శ్రీకాంత్, ముఖషీర్ పాషా, ధనుంజయ్, సదాశివ్, గణపురం సందీప్, మాజీ కౌన్సిలర్ సిందం శ్రీనివాస్, ప్రాణహిత సాధన సమితి కన్వీనర్ గొడిసెల క్రిష్ణమోహన్‌గౌడ్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ - పెంచికల్‌పేట్

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ అధికారి గోపీకృష్ణ అన్నారు. మండలంలోని అగర్‌గూడ గ్రామంలో భారత వికసిత కార్యక్రమాన్ని నిర్వహించి 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది శేఖర్, గ్రామస్తులు సుధాకర్, శంకర్, మోహన్‌రావు, చిన్నన్న, శంకరి, పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ చేసిన టీయూటీఎఫ్ సభ్యులు



నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

టీయూటీఎఫ్ వ్యవస్థాపకులు స్వామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.శాంతి కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి సమస్యలు పరిష్కరించిన ఘనత స్వామిరెడ్డికి దక్కుతుందన్నారు. టీయూటీఎఫ్ సంఘాన్ని స్థాపించిన ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సంఘం ముందుకు వెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ ఓ సీతారాం, వైద్యాధికారి నాగరాజు, టీయూటీఎఫ్ జిల్లా మహిళా కార్యదర్శి సవిత, మండల అధ్యక్షుడు లక్ష్మయ్య సభ్యులు కిరణ్ బేబీ, స్వర్ణలత, మంజు భార్గవి పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్



నవతెలంగాణ - రెబ్బెన

మాజీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును తెలంగాణ భవన్‌లో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ నాయకులు అంతా కలిసికట్టుగా పనిచేసి ఎంపీ అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలని కేటీఆర్ సూచించారు.

మేరు కులస్తులను అన్నివిధాలుగా ఆదుకుంటాం

- మేరు పట్టణ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే శంకర్



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

మేరు కులస్తులను అన్నివిధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇటీవల మేరు సంఘం ఎన్నికలు జరుగగా నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేరు సంఘం అంటే తనకు ఎంతో అభిమానమని, తాను కూడా చిన్నతనంలో టైలర్ పని నేర్చుకున్న అని గుర్తు చేశారు. అనంతరం సంఘం పట్టణ అధ్యక్షుడిగా పెద్దివార్ సంతోష్, ప్రధాన కార్యదర్శిగా భీమేష్, కోశాధికారిగా రమేష్‌తో పాటు కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, పిల్లి కిషన్, పసుల ప్రతాప్, నర్రా నవీన్ యాదవ్, జక్కుల శ్రీనివాస్, ప్రభాకర్ స్వామి, బిజెపి నాయకులు లాలా మున్నా, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



నవతెలంగాణ - సిర్పూర్(టి)

మండలంలోని పారిగాం గ్రామానికి చెందిన రైతు నాగపురి రమేష్(54) విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రమేష్ ఉదయం తన పొలానికి వెళ్లి విద్యుత్ మోటార్ ఆన్ చేయగా కరెంటు లేకపోవడంతో పొలం గట్టు సమీపంలో ఉన్న 40 కేవీ విద్యుత్ లైన్ వద్దకు వెళ్లారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంటు తీగను పరిశీలిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. చుట్టుపక్కల వారు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించగా అప్పటికే రమేష్ మృతి చెందినట్టు వారు తెలిపారు. కుమారుడు ఆకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బడుగుల విద్య కోసం పోరాడిన ధీశాలి సావిత్రీబాయిపూలే

నవతెలంగాణ-హాజీపూర్

దేశంలో నెలకొన్న అసమానతల కారణంగానే భారతదేశం వెనకబడిపోయిందని గుర్తించిన సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలే దంపతులు కుల వ్యవస్థ నిర్మూలన కోసం జీవితాంతం పాటుపడ్డారని వక్తలు కొనియాడారు. బుధవారం బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముల్కల్ల జిల్లా పరిషత్ హైస్కూలులో సావిత్రిబాయి పూలే 193వ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం మాట్లాడుతూ కొందరు స్వార్థపరుల తప్పుడు ఆలోచనల కారణంగానే దేశంలో కుల వ్యవస్థ నెలకొందని, జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే త్యాగనిరతితో కృషి చేసి కులవ్యవస్థ నిర్మూలనకు పాటుపడ్డారని పేర్కొన్నారు. నిమ్న వర్గాలు స్త్రీల విద్య కోసం పాటుపడిన సావిత్రిబాయి పూలేను అభివృద్ధి నిరోధక కుల దురహంకారులు అడుగడుగునా అవమానించారని తెలిపారు. మహాత్మా పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ కారణంగానే సమాజంలో చైతన్యం వెల్లివిరిసిందని పేర్కొన్నారు. నేటి విద్యార్థులు పూలే దంపతుల వారసత్వాన్ని నిలుపుతూ ప్రగతి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పేర్కొన్నారు. బీసీ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రకెక్కిన సావిత్రిబాయి పూలే జన్మదినాన్నే ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు బొమ్మ గణపతిరెడ్డి, సామాజిక ఉద్యమకారులు సమ్ము రాజన్న, మామిడిశెట్టి విశ్వం, అడ్వకేట్ నరేందర్, చంద్రశేఖర్, అధ్యాపకులు బన్న రవీందర్, జగన్మోహనరావు, సబిత, వనజ, రేణుక స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.



హాజీపూర్ : మంచిర్యాలలో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే జయంతి

కెరమెరి : మహిళ హక్కుల ఉద్యమ కెరటం సావిత్రిబాయి పూలే అని అఖిల భారత మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ విజ్ఞానం స్వేచ్ఛ, స్వాతంత్రాలను స్త్రీ జాతికి ప్రసాదించి మహనీయురాలని పేర్కొన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. మూఢాచారాలను రూపుమాపడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆడపిల్లలకు విద్య ఆవశ్యకత, స్త్రీ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం మండల అధ్యక్షుడు కావుడే తులసిరాం, సెండే నారాయణ్, కోట్రంగే తిరుపతి పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ : సావిత్రి పూలే జయంతిని బుధవారం రాస్పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఏటుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలను మానసికంగా, శారీరకంగా చిత్రహింసలకు గురిచేస్తూ, బానిసత్వంలోకి నెట్టిన సందర్భంలో 'మహిళా హక్కులు మానవ హక్కులే' అని నినదించి 'పుస్తకమే మహిళా బానిసత్వాన్ని నిర్మూలించే ఆయుధమని' వివక్షతను, దాడులను సమర్థవంతంగా ఎదుర్కొని మహిళలకు చదువు నేర్పించిన మహనీయురాలు సావిత్రి పూలే అన్నారు. భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి, 12 మే 1848న దేశంలో మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందారపు ప్రకాష్, మహిపాల్, దివ్యశ్రీ, రవికుమార్, ఉమేష్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో రక్తదాన శిబిరం

సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఇండియన్ మోక్షిత డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పట్టణంలోని విజేత హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. డాక్టర్ విద్యాసాగర్ కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ గ్రాండ్ మాస్టర్ కృష్ణ, డాన్స్ మాస్టర్లు డొంగ్రి సంతోష్, ఆకాష్, దుర్గం రాకేష్, బాలభరతి స్కూల్ చైర్మన్ వసీముద్దిన్, రిటైర్డ్ ఆర్మీ జవాన్ శివ పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సావిత్రీబాయి పూలే 193వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జశ్వంత్ బుద్ధవిహార్‌లో సావిత్రీబాయి పూలే 193వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు జయరాం మాట్లాడుతూ భారతదేశంలోని మహిళలకు విద్యనందించిన మొట్టమొదటి మహిళా టీచర్ అని కొనియాడారు. ఆమె చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు పాండు, విఠల్, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

రెబ్బెన : మండలంలోని కొండపల్లి గ్రామంలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను పూలే సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే సేవా సమితి వ్యవస్థాపకులు మొర్లె తిరుపతి మాట్లాడుతూ స్త్రీలకు విద్యనందించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలన్నారు. ప్రముఖ సంఘసంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతదేశ మొదటి సామాజిక న్యాయ సిద్ధాంతవేత్త, పురాణ ఇతిహాసాలను హేతువాద దృక్పథంతో రాసిన పూలే దంపతులకు భారతరత్న ఇచ్చి గౌరవించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వడాయి శాంత, పూలే సేవా సమితి సభ్యులు గుర్మలే సత్తయ్య, రాజేందర్, సాయి, వడాయి శ్రీకాంత్, గ్రామ పటేల్ సొండ్లె దత్తు పాల్గొన్నారు.



కెరమెరి



రెబ్బెన



కాగజ్‌నగర్‌రూరల్‌: రాస్పెల్లి పాఠశాలలో...

టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బోథ్



మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో టీయూటీఎఫ్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీడీఓ సుశీల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూటీఎఫ్ మండల అధ్యక్షులు బైరి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాటం చేస్తున్న సంఘం తమదన్నారు. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి వస్తే వాటిని పరిష్కారించే దిశగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అప్పాల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సురేష్ వైద్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, మండల సహాధ్యక్షులు ఈద్గామ్ రాజేశ్వర్, నాయకులు మోహన్ రెడ్డి, రమేష్ చందర్, గంగాసాగర్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులకు టీకాలు వేయించాలి

నవతెలంగాణ-నార్నూర్



చిన్నారులకు తలిదండ్రులు వ్యాధి నిరోధక టీకాలు తప్పని సరిగా వేయించాలని పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని దుర్గానగర్, విజయ్ నగర్ కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి చిన్నారులు, గర్భిణులు, పలువురికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. చలికాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చరణ్ దాస్, వైద్య సిబ్బంది శీల, జ్యోతి, గ్రామస్తులు ఉన్నారు.

ప్రజాపాలనలో లక్షకుపైగా దరఖాస్తులు : కలెక్టర్



ఆదిలాబాద్‌లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో నాలుగు రోజుల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో లక్షకు పైగా దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం పట్టణంలోని బ్రాహ్మణవాడలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుందన్నారు. నాలుగు రోజుల్లో లక్షకుపైగా దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియని తెలిపారు. గ్రామ, వార్డు సభలలో షెడ్యూల్ ప్రకారం దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుందని, ఆ రోజు దరఖాస్తు సమర్పించని వారు మరుసటి రోజు, ఆ తరువాత రోజైన సంబంధిత అధికారులకు అందించవచ్చన్నారు. రేషన్ కార్డు లేని వారు ఆ కాలంలో లేదని, ఆధార్ కార్డు వివరాలు పూరించి సమర్పించాలని సూచించారు. అవసరమైన కౌంటర్‌లను ఏర్పాటు చేశామని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ శైలజ, సీసీఓ వెంకట రమణ, అధికారులు, ప్రజాప్రతినిధులున్నారు.

తాంసి : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీల లబ్దికోసం లబ్దిదారులు ధరఖాస్తు చేసుకునే సమయంలో తొందర పడకుండా తప్పులు లేకుండా పూరించి అధికారులకు అందించి రసీదు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అర్జీదారులకు సూచించారు. బుధవారం మండలంలోని పొన్నారి గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని అధికారులకు అర్జీదారులకు దరఖాస్తులపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీల పథకాలను లబ్ది పొందేందుకు తెల్ల రేషన్ కార్డు కలిగిన వారితో పాటు రేషన్ కార్డు లేని వారు కూడా ఈ దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులేనని తెలిపారు. దరఖాస్తు ఫారాలలో పొందపరచిన వాటిని క్షుణ్ణంగా చదివి తప్పులు లేకుండా పూరించాలన్నారు. యజమాని పాస్ ఫోటో ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్‌లతో పాటు మిగతా కుటుంబ సభ్యుల పేర్లతో పాటు ఆధార్‌కార్డు నంబర్లను రాయాలన్నారు. అధికారులు దరఖాస్తు ఫారాలను పరిశీలించిన తర్వాతనే తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ రేఖా, ఎంపీడీఓ భూమయ్య, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

జైనథ్ : మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పథకాలు ప్రవేశ పెడుతుందని, ఈ పథకాలకు అర్హులైన ప్రజలందరికీ అందేలా చూస్తానన్నారు. సక్రమంగా దరఖాస్తులు స్వీకరించే విధంగా అధికారులు పని చేయాలన్నారు. అనంతరం దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవన్న, ఎంపీటీసీ కోడిచర్ల సుదర్శన్, ఎంపీటీసీ కరుణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాకేష్ రెడ్డి, ఎంపీడీఓ గజనన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని తంతోలి గ్రామంలలో ఎమ్మెల్యే పాయల శంకర్ పాల్గొన్నారు. బుధవారం గ్రామాలో దరఖాస్తు స్వీకరణను పరిశీలించి ప్రజల నుంచి అర్జిలను తీసుకున్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడవి లక్ష్మి, తహసీల్దార్ దిలీప్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, జిల్లా నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నార్నూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి గ్రామ సభలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడానికి చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుంది. బుధవారం నార్నూర్ మండలంలోని ఉమ్రి, చోర్‌గావ్ గ్రామ పంచాయితీ, గాదిగూడ మండలంలోని ధాబా-కే, ధాబా -బి, కునికాసా, మెడిగూడ గ్రామ పంచాయితీలో అదికారులు దరఖాస్తులు స్వీకరించారు. అర్హులైన ప్రతిఒక్కరూ ధరకాస్తులను స్వీకరించాలని ఎంపీడీఓ కావలా రమేష్, డీఎల్‌పీఓ భిక్షపతి గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి రామేశ్వర్, తహసీల్దార్ రాజలింగు, ఏఓలు గణేష్ రాథోడ్, రమేష్, ఏఈఓలు శుభాని, శ్రీనివాస్, ఇన్‌ఛార్జి ఎంపిఓ గంగాసింగ్, సాయి ప్రసాద్, సర్పంచులు రాథోడ్ రవీందర్, ఆత్రం అనసూయ, కార్యదర్శి లఖన్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

ఇంద్రవెల్లి : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆరంభించిన ప్రజాపాలన(అభయహస్తం) దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. బుధవారం మండలంలోని దేవాపూర్, ఏమాయికుంట, పిట్టబొంగరం, హీరాపూర్ తదితర పంచాయతీల్లో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అనేక మంది ప్రజలు దరఖాస్తుల పూరించడంపై అవగాహన లేక ఇబ్బందులకు గురయ్యారు. భూమి లేని వారు రైతు భరోసా దరఖాస్తులు నింపేందుకు తికమక పడ్డారు. ముఖ్యంగా కౌలు రైతులు దరఖాస్తులో సర్వే నంబర్ నింపేందుకు తిప్పలు పడ్డారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్, సర్పంచులు గోడం నాగోరావ్, జాదవ్ లఖన్, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తలమడుగు : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కజ్జర్ల, దేవాపూర్, లింగి, కుచలాపూర్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారుల నుండి దరఖాస్తు ఫారాలు స్వీకరించారు. కజర్ల గ్రామ ప్రజాపాలనలో జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టరన్నారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి లబ్ది చేకూర్చే విధంగా పథకాలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఇండ్ల నిర్మాణం చేపట్టిందని, గత పాలకులు పేద వారి కోసం చిన్న గుడిసె కూడా నిర్మాణం చేపట్టలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మహవీర్, ఎంపీపీ కళ్యాణ లక్ష్మి రాజేశ్వర్, ఎంపీడీఓ రమాకాంత్, తహసీల్దార్ రాజ్ మోహన్, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, బోత్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్, ఎంపీఓ దిలీప్ కుమార్, ఎంపీటీసీ గోదావరి కమలాకర్, సర్పంచులు రేవతి పోచ్చన్న, ప్రభావతి దేవరావు, ఉప సర్పంచ్లు కిసాన్, దయాకర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీలు వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



తాంసిలో..



జైనథ్‌లో..



నార్నూర్‌లో..



తలమడుగులో..

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఉట్నూర్

నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను డీఎస్పీ నగేందర్, తహసీల్దార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీస్పీ మాట్లాడుతూ ప్రజాల సమస్యల పరిష్కరంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. వార్తలు ప్రజలకు చేరవేయడంలో వారి కష్టం ఎంతో ఉంటుందన్నారు. ఇందులో రిపోర్టర్ వసంత్ రావు, లైవ్ నాయకులు రవీందర్ ఉన్నారు.

ఉపాధిహామీలో లోటుపాట్లను సవరించాలి



నవతెలంగాణ-నార్నూర్

ఉపాధిహామీలో జరిగిన లోటుపాట్లను సవరించుకోవాలని ఉపాధి హామీ సిబ్బందికి డీఆర్‌డీఓ కిషన్ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఏప్రిల్ ఒకటి నుంచి 31 మార్చి 2023 వరకు ఆయా గ్రామ పంచాయితీలో 375 వివిధ వెజ్ మెటీరియల్ పనులకు రూ. 6,57,58,693 పనులు నిర్వహించారు. సామాజిక తనిఖీ నిర్వహించగా అందులో రూ.5,96,312 రికవరీ కి ఆదేశించారు. రూ.50012 జరిమాన విధించారు. ఉపాధి హామీలో అవకతలకు పాల్పడితే చర్యలు ఉంటాయని ఆదేశించారు. సామాజిక తనిఖీలో ఏపీడీ రవీందర్ రాథోడ్, ఎంపీపీ కనక మోతుబాయి, ఎంపీడీఓ కావలా రమేష్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, ఏపీఓ సురేందర్, ఎంపీటీసీ అబెదా ఖానం, టీఏలు సాదిక్, సచిన్, వికాస్, సురేష్, లావణ్య, జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామల ఆజాద్ సంఘం సభ్యులకు సూచించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(న్యూడెమోక్రసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న అజ్మీర వినోద్ పీడీఎస్‌యూలో చేరారు. బుధవారం పట్టణంలోని సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ రాకపోవడంతో విద్యార్థులకు కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా వేధింపులకు గురి చేసే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంగా యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఆదివాసి, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మహేందర్, జిల్లా అధ్యక్షులు సిడాం సాయి, జిల్లా కార్యదర్శి కుమ్ర అశోక్ పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో నిర్మల్ కలెక్టర్ పూజలు

నవతెలంగాణ బాసర

సరస్వతి దేవి అమ్మవారిని బుధవారం నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న కలెక్టర్‌ను మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో కలెక్టర్‌తో ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి హారతినిచ్చి ఆశీర్వదించారు. ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్ ఆలయ చరిత్రను విశిష్టతను వివరించారు. ఆలయ చైర్మెన్ శరత్ పాటక్ శాలువతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట ఆలయ ఈఓ విజయ రమరావు, అధికారులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎన్‌హెచ్‌ఎమ్ ఉద్యోగుల రెగ్యులరైజెషన్, ఇతర సమస్యలపై ప్రస్తావించాలని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ అనిల్, జిల్లా అధ్యక్షులు దొంతుల ప్రవీణ్, కార్యదర్శి గితేష్, ఆర్గనైజెషన్ సెక్రటరీ గోపాల్, షాహిస్తా, జిల్లా నాయకులు చైల్డ్ సైకాలజీ శ్రీకాంత్, ఐడీఎస్‌పీ శివ ప్రసాద్, రమణ, దత్త్రాత్రి, చిరంజీవి ఉన్నారు..

ఘనంగా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ



నవతెలంగాణ-ముధోల్

మండలంలోని విట్టోలి గ్రామంలో బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణను ఘనంగా నిర్వహించారు. గ్రామ వీరశైవలింగాయాత్ సంఘం ఆధ్వర్యంలో రాజేశ్వర శివలింగ్ శివాచార్య మహరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బసవేశ్వర విగ్రహాన్నికి పూలమాలలు వేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 12వ శతాబ్దపు విప్లవకారులలో బసవేశ్వరుడు ఒకరిని, మనుషులంతా ఒక్కటేనని, శివుడే సత్యం నిత్యమని నమ్మిన సిద్ధాంతకర్త అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మోహన్ రావు పటేల్, సర్పంచ్ సత్తయ్య గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మండల ఇన్‌చార్జి తాటివార్ రమేష్, ఎంపీటీసీలు దేవోజీ భూమేష్, లక్ష్మీనారాయణ, వీరశైవ లింగాయాత్ సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్, డీసీఓ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. జనవరి 6 వరకు రూ. 100 రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని తెలిపారు. నాణ్యమైన విద్యా వసతి సౌకర్యాల కోసం గురుకులాలు ఏర్పాటు చేయబడ్డాయని, తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తు కోసం ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నేడు లూయి బ్రెయిలీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంధుల ఆశాజ్యోతి లూయి బ్రెయిలీ 215వ జయంతి వేడుకలను 4న గురువారం ఉదయం 11 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశ, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ అధికారి మిల్క ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అంధ విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని ఈ వేడుకలను జయప్రదం చేయాలని ఆమె కోరారు.

నేడు పాటగూడలో దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

చలితీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పీటీజీ(కొలాం) గిరిజనులు అధికంగా ఉంటే పాటగూడలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐడీ సిబ్బంది రమణ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో చలి నుంచి రక్షించుటకు దుప్పట్లు పంపిణీ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించు కావాలని ఆయన కోరారు.

కూచిపూడిలో కళాకారులు ప్రతిభ అభినందనీయం



కూచిపూడి కళాకారులతో సెక్టోరియల్ అధికారి ఉదయశ్రీ

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

కూచిపూడిలో బాల కేంద్రం కళాకారులు గిన్నిస్ రికార్డ్‌లో చోటు దక్కించుకోవడం అభినందనీయమని సెక్టోరియల్ అధికారి ఉదయ శ్రీ అన్నారు. గిన్నిస్ బుక్‌లో రికార్డుల సాధించిన కళాకారులకు బాల కేంద్రం తలిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ను సెక్టోరియల్ అధికారి నారాయణతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిసెంబర్ 24న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడామీ నిర్వహించిన కూచిపూడి మహా బృంద నృత్యంలో పాల్గొన్న చిన్నారులను సన్మానించారు. అతిథులు మాట్లాడుతూ ప్రపంచంలో గొప్పదైన రికార్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో ఆదిలాబాద్ జిల్లా బాల కేంద్రం కళాకారులు చోటు సాధించడం సంతోషకరమైన విషయమన్నారు. అంతకు ముందు చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో బాల కేంద్రం శిక్షకులు దత్తు, మిట్టు రవి, తలిదండ్రుల సంఘం ఉపాధ్యక్షులు సృజన, కల్చరల్ ఆర్గనైజర్ కొంకటి శ్రావణ్ కుమార్, సభ్యులు రుచిత, అనూష, శిక్షకులు చంద్రకళ దేవి, ఇందయ్య పాల్గొన్నారు.

నిర్భయంగా షీ టీం బృందాలు విధులు నిర్వర్తించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సమర్థవంతంగా, ఎటువంటి భయాందోళనలు లేకుండా, నిర్భయంగా షీ టీం బృందాలు విధులు నిర్వర్తించాలని ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు. బుధవారం డీపీఓలో జిల్లాలోని రెండు షీ టీం బృందాలతో సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరం విధులలో భాగంగా 438 అవగాహన కార్యక్రమాల ద్వారా 55920 విద్యార్థులకు ప్రజలకు చైతన్యాన్ని కలిగించడం జరిగిందని తెలిపారు. 97 కౌన్సిలింగ్‌ల ద్వారా 16 ఎఫ్ఐఆర్ కేసులు, 86 పీటీ కేసులను నమోదు చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో కొనసాగుతున్నారన్నారు. ఈ సంవత్సరం పాఠశాలలు, కళాశాలలు, పార్కులు, జాతరలలో, విద్యార్థులు, ప్రజలకు మత్తు పదార్థాల నివారణ, సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న పద్ధతులు, సామాజిక మాధ్యమాల ద్వారా చిన్న పిల్లలు యువతులు మోసపోతున్న తీరును ప్రజలకు తెలియజేసి చైతన్య పరచాలని సూచించారు. అత్యవసర సమయాలలో అదనంగా పోలీసులను కేటాయించి ఆకతాయిలను అరికట్టాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రజలు గుమిగుడే మార్కెట్లలో నిరంతరం సంచరిస్తూ మహిళలకు రక్షణగా షీ టీం ఎల్లవేళలా మొదటి ప్రాధాన్యతను కల్పించి సహాయం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ సీహెచ్ శ్రీనివాస్, సీఐ రవీందర్, సీసీ దుర్గం శ్రీనివాస్, షీటీం సిబ్బంది వినోద్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, సుశీల సత్యమోహన్, హెడ్ కానిస్టేబుల్ భాగ్య పాల్గొన్నారు.



షీటీం బృంద సభ్యులతో మాట్లాడుతున్న ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

11న చలో కొత్తపల్లి విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఉట్నూర్

నార్నూర్ మండల కొత్తపల్లి-హెచ్ దీక్ష భూమిలో 11న గురు మిలన్‌ను బంజారా కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ లంబాడ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ జాదవ్ వినోద్ కోరారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్తపల్లిలో 7 నుంచి 11 వరకు జాతర ఉంటుందని, తెలంగాణ నుంచి కాక మహారాష్ట్ర చత్తీష్‌ఘడ్, కర్ణాటక రాష్టాల నుంచి లాంబాడీలు భారీగా తరలి వస్తారని తెలిపారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆర్టీసీ అధికారులు ఈ ఐదు రోజులు కొత్తపల్లికి ఉట్నూర్ నుంచి కొత్తపల్లికి ప్రత్యేక బస్సులను నడపాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఇన్‌చార్జి చవాన్ సేవదాస్, జాదవ్ రవికిరణ్, బానోత్ రవీందర్, నాయకులు పాల్గొన్నారు.



వివేకానంద్‌చౌక్‌లో మిగిలిన పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

నూతనంగా నిర్మించిన వివేకానంద్ చౌక్‌లో మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని యువజన సంఘాల నాయకులు కోరారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ శైలజ, ఎమ్మెల్యే పాయల శంకర్‌లను కలిసి వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా, పట్టణ యువజన సంఘాల సమితి అధ్యక్షులు బాలశంకర్ కృష్ణ, ఊరే గణేష్ మాట్లాడుతూ నూతన వివేకానంద కూడలిలో పూర్తి చేయాల్సిన పనులు ఇంకా ఉన్నాయన్నారు. ఎన్నికల నేపథ్యంలో చౌక్‌ను హడావిడిగా ప్రారంభిచామని తెలిపారు. పట్టణ సుందరీకరణలో భాగంగా వివేకానంద చౌక్‌లో మిగులు పనులు పూర్తి చేయాలని కోరారు. 12న స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలు జరుపుకోనున్న నేపథ్యంలో అంతకు ముందే పనులు పూర్తి చేయాలని కోరారు. వాహనదారుల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రిలింగ్, స్టాండ్, సెంటర్ లైటింగ్, లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఇందులో యువజన సంఘాల నాయకులు గణేష్, సవీన్ రెడ్డి, శ్రీకాంత్, నిఖిల్, అర్బత్ ఖాన్, అజీజ్, సామల ప్రశాంత్, రానప్రతాప్, పసుపుల రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ - కౌటాల

ఈ నెల 11న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టీయూసీఐ రాష్ట్ర సభ్యులు గోగర్ల తిరుపతి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన జిన్నింగు మిల్లు కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మిక రంగంపై ఫాసిస్టు దాడితో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రయివేటు, కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ కార్మికుల కడుపు కొడుతోందన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తుందన్నారు. ఆకలి చావులు, నిరుద్యోగ సమస్య, నిత్యావసర ధరలు పెరిగిపోతున్నా ప్రజలను సంక్షేమ పథకాల పేరుతో మభ్యపెట్టి అన్ని రంగాలను లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలోకి నెట్టి ప్రజలపై అధిక పన్నుల భారం మోపుతున్నారన్నారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టీయూసీఐ రాష్ట్ర మహాసభకు అధిక సంఖ్యలో కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఫాదర్ చావరా వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్

కాగజ్‌నగర్ రూరల్ : పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్లో బుధవారం నిర్వహించిన చర్చి వ్యవస్థాపకులు ఫాదర్ చావరా వర్ధంతిలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చావరా చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఫాదర్ చావరా గొప్ప సంఘసంస్కర్త అని, ప్రతి చర్చి వద్ద ఒక పాఠశాల నిర్మించాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అంతకు ముందు ఇటీవల ఎమ్మెల్యేగా ఎన్నికైన పాల్వాయి హరీష్ బాబును అధ్యాపక బృందం, పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాల్కు మోని పాల్గొన్నారు.



ఎస్పీఎం సొసైటీ అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి



నవతెలంగాణ - కాగజ్‌నగర్

సిర్పూర్ పేపర్ మిల్లు కోపరేటివ్ సొసైటీపై సమగ్ర విచారణ చేపట్టి కార్మికులకు న్యాయం చేయాలని ఎస్పీఎం పరిరక్షణ కమిటీ సభ్యులు కోరారు. బుధవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. 2023 అక్టోబర్ 10న సొసైటీలో కార్మికులకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా సహకార సంఘం అధికారిణి తారామణి స్పందించి నవంబర్ 18న అసిస్టెంట్ రిజిస్ట్రార్ సామ్యుల్ మాథ్యూను విచారణకు ఆదేశించారన్నారు. బుధవారం ఎస్పీఎంలో పనిచేస్తున్న సొసైటీ బాధ్యులు రమేష్‌కు సహకార సంఘం తరపున సదానందం మెమో జారీ చేశారని తెలిపారు. 2014 నుండి సొసైటీలో జరిగిన లావాదేవీలు, బ్యాంక్ అకౌంట్లు అన్ని అందజేయాలని ఆదేశించారని తెలిపారు. నూతన ప్రభుత్వంపై తాము పూర్తి విశ్వాసంతో ఉన్నామని, విచారణ సవ్యంగా సాగి కార్మికులకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని తెలిపారు. కార్మికులకు న్యాయం జరగని పక్షంలో ఎమ్మెల్యే హరీష్‌బాబు నాయకత్వంలో సీబీఐ, ఈడీ దృష్టికి తీసుకెళ్లి సమగ్ర దర్యాప్తు చేయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్‌రావు, ఎకె సింఘ్, శంకరయ్య షబ్బీర్, నడెం రవి, సునీల్ సింగ్ పాల్గొన్నారు.

మండల ఉపాధ్యాయురాలికి సావిత్రిబాయిఫూలే అవార్డు

నవతెలంగాణ-కెరమెరి



మండలంలోని సావర్‌ఖేడ పాఠశాలలో పనిచేస్తున్న కడార్ల వీణ సావిత్రిబాయి ఫూలే అవార్డుకు ఎంపికైనట్లు మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెట్కులే సుకుమార్ తెలిపారు. సావిత్రిబాయి ఫూలే 193వ జయంతి సందర్భంగా నాగపూర్‌లో జనవరి 7న నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో కృషి చేస్తున్న 36 మందిని ఎంపిక చేయగా వీణ ఒకరు. అవార్డును క్షత్రియ కోసరే మాలి సమాజ్ వారు అందజేస్తున్నట్లు వివరించారు. వీణ స్థానికంగా నివాసం ఉంటూ విద్యార్థులకు సెలవు రోజుల్లో కూడా ఇంటి వద్ద బోధన చేస్తూ ఉంటుంది. అవార్డు రావడంతో బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో విద్యార్థులకు మరింత ఉపయోగపడేలా బోధన చేస్తానని ఆమె తెలిపారు. ఇదే పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు రంగయ్య జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొంది చరిత్ర సృష్టించగా, ప్రస్తుతం మరో అవార్డు అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు వీణకు రావడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కోవలక్ష్మి నివాసంలో మంగళవారం రాత్రి అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. గూడెం అయ్యప్ప ఆలయ పూజారి పురుషోత్తమాచారి పూజ నిర్వహించగా కోవ సోనేరావు, లక్ష్మి దంపతులు పూజలో పాల్గొన్నారు. రకరకాల పండ్లు, డ్రై ఫ్రూట్, పండ్ల రసాలు, పంచామృతాలతో స్వామికి అభిషేకం నిర్వహించారు. మంచిర్యాలకు చెందిన కాలు బృందం భజన ఆద్యంతం భక్తులను అలరించింది. స్వామికి పల్లకిసేవ చేస్తూ మాలదారులు పేటతుల్లి ఆటలతో హోరెత్తించారు. పూజా కార్యక్రమానికి ఎమ్మెల్సీ దండే విటల్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ దంపతులు, నాయకులు మర్సుకోల సరస్వతి, కోవ సాయినాథ్, జడ్పిటిసి కోవ అరుణ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు చంద్రమోహన్, వినాయక్, మోహన్, శ్యాంసుందర్, శ్రీనివాస్, సంతోష్, బాల రాము, చిట్టిమల్ల సంతోష్, దూడల అశోక్, మడావి శ్రీనివాస్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

కాగజ్‌నగర్ పట్టణ, మండలానికి చెందిన లబ్ధిదారులకు బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 63 కళ్యాణలక్ష్మి, 13 షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, డిప్యూటీ తాహసీల్దార్ రఘునాథరావు, నాయకులు సిందం శ్రీనివాస్, పుల్ల అశోక్, తిరుపతి పాల్గొన్నారు.

ఇంటింటికి అయోధ్య పూజిత అక్షింతలు

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

మండలంలోని కొత్తగూడ అభయాంజనేయ ఆలయం వద్ద బుధవారం అయోధ్య పూజిత అక్షింతలను ప్రత్యేక పూజలు నిర్వహించి మండలంలోని ప్రతి గ్రామానికి అక్షింతలను అందజేశారు. ప్రతి ఒక్కరు గ్రామంలో ఇంటింటికి తిరిగి అక్షింతలను, అయోధ్య రామాలయం చిత్రపటాన్ని అందజేయాలని ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు రంగస్వామి కోరారు. కార్యక్రమంలో శ్రీరామ సేవా సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్, ఆర్ఎస్ఎస్ భజరంత్‌దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రీబాయి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూప్నర్ రమేశ్



ఆసిఫాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు విద్యాభ్యాసం చేయడానికి భయాలను తొలగించిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూప్నర్ రమేశ్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని సంఘ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాల మహిళలు విద్యకు దూరంగా ఉన్న సమయంలో వారిని ప్రేరేపించడంతో పాటు మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పని చేసిందని అన్నారు. సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిబాపూలే ప్రోత్సాహంతో స్త్రీలకు విద్య నేర్పించడానికి పాఠశాలలను తెరిపించి ఎంతోమంది స్త్రీలకు చదువు చెప్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కోట వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరగడే మారుతీ పటేల్, బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, బీసీ సంఘం నాయకులు కమలాకర్, మాలి సంఘం నాయకులు మోర్లే తిరుపతి, శ్యామ్‌రావు, మెంగ్రే మారుతీ, ఆడే సాగర్ నీకురే బిక్కజీ నారాయణ పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

జిల్లా కేంద్రంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు సిఐటియు, కేవీపీఎస్, డివైఎఫ్ఐ నాయకులు నిర్వహించారు. కెవిపిస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన తత్వం సావిత్రిబాయిదని కొనియాడారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జాదవ్ రాజేందర్ మాట్లాడుతూ భర్త అడుగుజాడల్లో నడిచి విద్యావంతురాలిగా ఎదిగిన సావిత్రిబాయి నేటి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు గేడం టికానంద్ మాట్లాడుతూ అవమానాలను మెట్లు చేసుకుని ఉన్నత శిఖరమంత ఖ్యాతి గడించి చదువుల తల్లిగా పేరు పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు దుర్గం రాజ్ కుమార్, శ్రావణి, ప్రజా గాయకుడు కిషన్, విద్యార్థినులు పాల్గొన్నారు.

జై భీమ్ సేన ఆధ్వర్యంలో

జై భీమ్ సేన ఆధ్వర్యంలో అంబేద్కర్‌చౌక్‌లో సేన జిల్లా అధ్యక్షుడు జాడి వినోద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుధాకర్ దుర్గే, మాలి సంఘం సభ్యులు, తేలి సంఘం సభ్యులు, మెంగ్రే మారుతి, హన్మంతు, నికురే బిక్కు, సెండే నారాయణ్, జై భీమ్ సేన జాడి కృష్ణజి, పెంటయ్య చంద్రి, కోశాధికారి అనిల్ దుర్గే, కట్కర్ భీమ్‌రావు, వెంకటేష్ జాడి, భారత్ జాడి, అజిత్ కట్కార్, సుభాష్ బార్కుటే, గోపాల్ బార్కుటే, సంతోష్ చునార్కర్ పాల్గొన్నారు.

కౌటాల : సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులను ఆ పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. మండలంలోని గుండాయిపేట్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గెడం నానాజీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో పీఆర్‌టీయూ తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఉమేష్, ఉపాధ్యాయులు రాకేష్, సత్యనారాయణ, శ్యాంసుందర్, నర్సింగ్‌రెడ్డి పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : భారతదేశంలో మహిళలకు విద్య అవసరమని మొట్టమొదటగా పోరాటం చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఐ దీకొండ రమేష్ అన్నారు. మండలకేంద్రంలో సావిత్రీబాయి పూలే 193వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన అగ్రవర్ణాలచే అణచివేయబడిన తరుణంలో వారందరికి న్యాయం జరగాలని తన భర్తతో కలిసి అనేక ఉద్యమాలు చేసిన వ్యక్తి అని అన్నారు. నేటి యువతి, యువకులు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాలను సాధించే దిశంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోర్లె బాలాజీ, ప్రధాన కార్యదర్శి నగరాడె రవి, ఎంపీటీసీ సోహెల్, ఇస్తారి, శంకర్, సంతోష్, ప్రకాష్, మాలీ కులస్తులు పాల్గొన్నారు.

బెజ్జూరు : మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని అఖిలభారత మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెట్కులే సుకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే 193వ జయంతి సందర్భంగా గాంధీ చౌక్ నుండి మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాల వరకు మాలీ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ధీర వనిత సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని కోరారు. మాలీ కులస్తులకు ఎస్‌టీ హోదా కోసం 23 సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌత్రే గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు కొట్రంగి రామకృష్ణ, మండల అధ్యక్షుడు ఆదే అశోక్, యూత్ అధ్యక్షుడు సురేష్, నాయకులు మోహన్, గోపాల్, వెంకటి, బాబురావు, వసంత్, అంజయ్య పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే 193వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతీయ సంఘసంస్కర్త బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి, బ్రాహ్మణిజానికి, మనస్మృతికి, వ్యతిరేకంగా పోరాడి బడుగు, బలహీన, దళిత వర్గాల మహిళల కోసం పాఠశాల ఏర్పాటు చేసి విద్యను అందించిన మొట్టమొదటి భారతీయ మహిళ యోధురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి నవీన్, ఉపాధ్యక్షులు సాయి క్రిష్ణ, జిల్లా కమిటీ సభ్యుడు నితిన్, నవీన్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..

తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్ పూలె 193 వ జయంతి సందర్భంగా మండలంలోని కోసినిలో గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జయదేవ అబ్రహం, కార్యదర్శి ఎం. శివప్రసాద్, వైఎస్ఆర్ మూర్తి, బావన్నల్లి నర్సయ్య, ఎం సుభాష్, ఎండి తాజుద్దీన్, కే పురుషోత్తం, అనువరుద్దీన్, రామయ్య, పి సీతారాం, వెంకట్ పాల్గొన్నారు.

చింతగూడ పాఠశాలలో..

చింతగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు లెండుగురే శ్యామ్‌రావ్ విద్యార్థులకు రెండు వందల నోటు పుస్తకాలు,పెన్నులు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే స్త్రీల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మాతృమూర్తి అన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మి నారాయణ, బీఎస్పీ నాయకులు ప్రణయ్, పుల్లలే మారుతి, సునీల్, శ్రీనివాస్, రాజేందర్, నగేష్, గోవర్దన్, రాము, ఉపాద్యాయులు లక్ష్మణ్, బాలకృష్ణ, ప్రియాంక, కవిత, స్రవంతి, అపర్ణ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీఎస్‌పీ మండల అధ్యక్షుడు భిట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి సావిత్రీబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, నాగేష్, లక్ష్మీ, భారతి, శ్రీధర్, విజయ్, రమాదేవి పాల్గొన్నారు.

బెజ్జూరు : మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని బీజేపీ నాయకులు సావిత్రీబాయి పూలే, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సామల తిరుపతి, రాకేష్, సంజీవ్, సంతోష్, కృష్ణ, తిరుపతి, వసంత్ ఉన్నారు.



సిర్పూర్(టి)



ఆసిఫాబాద్ : డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో..



బెజ్జూర్

ఓటరు జాబితా సవరణను పకడ్బందీగా నిర్వహించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. బుధవారం ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఆర్‌డిఓలు కదం సురేష్, కాసబోయిన సురేష్‌లతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించాలని, రేషనలైజేషన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్లు ఇతర ప్రాంతాలలో ఓటు వేసే వారు ఫారం 8 నింపడం ద్వారా ఓటర్ కేంద్రం మార్పుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. 2 కిలోమీటర్ల పరిధి దాటిన ప్రాంతాలలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల కొరకు సిర్పూర్ నియోజకవర్గ పరిధిలో 27, ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిధిలో 52 సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 20, 21 తేదీలలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాల వయసు దాటిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని, స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్క కుటుంబం దరఖాస్తు చేసుకోవాలి

- పంచాయతీ రాజ్ ఈఈ ప్రభాకర్



నవతెలంగాణ - రెబ్బెన

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఐదు గ్యారెంటీల పథకాలు పొందేందుకు అర్హులైన ప్రతి ఒక కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని పంచాయతీ రాజ్ ఈఈ ప్రభాకర్ తెలిపారు. ఐదు గ్యారెంటీల పథకంలో భాగంగా బుధవారం మండలంలోని తుంగెడ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ పెంటయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్‌తో కలిసి ప్రజాపాలనలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న గ్యారెంటీ పథకాలు లబ్ధి పొందేందుకు ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. పథకంలో లబ్ధి పొందేందుకు దరఖాస్తు ఫారంలో పొందుపరిచిన గ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు ఎటువంటి అపోహలకు పోకుండా మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా దరఖాస్తు ఫారాలను గ్రామసభకు తీసుకొచ్చి అధికారులకు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ నెల ఆరో తేదీ వరకు గ్రామసభలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో తుంగెడ సర్పంచ్ పెంటయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సమీర్, ఎంపీఓ అహ్మద్‌పాషా, ఉప సర్పంచ్ సాయికృష్ణ, నాయకులు పల్లె ప్రకాష్, ఆనంద్, హరీష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వాంకిడి : మండలంలోని తమేళా, జంబుల్‌దరి, తెగాపూర్, గోయగావ్ గ్రామ పంచాయతీల్లో ప్రజల నుండి వచ్చిన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించామని తహసీల్దార్ రెహిమొద్దీన్, ఎంపీడీఓ శివకుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తులను జనవరి 6వ తేదీ లోపు గ్రామ పంచాయతీలో అందజేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - బెజ్జూరు

మండలంలోని ఏటిగూడ గ్రామానికి చెందిన ఎర్నాగి లక్ష్మక్క మంగళవారం రాత్రి మృతి చెందింది. బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృతురాలి కుమారుడికి దివ్యాంగుల పింఛన్ మంజూరు చేసేందుకు తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సామల తిరుపతి, అన్నారం తిరుపతి, ఆదె అశోక్, తొర్రెం జలపతి, తిరుపతి, ఇప్పకాయల శంకర్, తలండి రాములు, గుండయ్య, రామయ్య, వెంకటి, పోచయ్య పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు..

లక్ష్మక్క కుటుంబ సభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి కుమారుడికి దివ్యాంగుల పెన్షన్ మంజూరుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు సుంకరి విష్ణుమూర్తి, తుర్రం వినోద్, తుమ్మల శ్రీకాంత్, సెండె బాబురావు, మోర్ల గంగులు, మహేష్, రాకేష్, అన్నాజీ పాల్గొన్నారు.





ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకోవాలి

నవతెలంగాణ-జన్నారం



పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కృషి చేసి ఆదిలాబాద్ పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జాన్సన్ నాయక్ అన్నారు. బుధవారం హైదరాబాదులో నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంటరీ స్థాయి బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో పాల్గొని దిశ నిర్దేశం చేశారు. రాష్ట్రంలో కనీసం 10 ఎంపీ స్థానాలు గెలుచుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి వైస్ ఎంపీపీ వినయ్ కుమార్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జాడి గంగాధర్, పీఏసీఎస్ చైర్మన్ నాసాని రాజన్న పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-జన్నారం



కామనపల్లి గ్రామానికి చెందిన కామెర రాజన్న అనే గ్రామస్తుడు అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న కామనపల్లి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి జాడి కిరణ్, అధ్యక్షుడు కొడిజుట్టు నరేష్ వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలి అని గల్ఫ్ కార్మికులకు కోరగా సేవ భావం కలిగిన గల్ఫ్ కార్మికులు తమవంతుగా రూ.16,500 ఆ కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ కార్మిక సంఘం సభ్యులు జూనుగురు రామన్న వంగల శేకర్, జాడి దుర్గయ్య, సాయి కుమార్, లక్ష్మీపతి, సతన్న, చిన్నన్న, సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయిఫూలే జయంతి



రామకృష్ణాపూర్‌లో..

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని స్థానిక మండల ప్రాథమిక పాఠశాలలో దళిత బహుజన ఐక్య వేదిక కన్వీనర్ పలిగిరి కనకరాజు ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిభాయి పూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం కనకరాజు మాట్లాడుతూ భారత దేశ మొదటి మహిళా విద్యావేత్త సావిత్రి భాయి పూలే అని కొనియాడారు. సమాజంలో మహిళలకు చదువును నిషేధించి కేవలం పిల్లలను కనే యంత్రాలుగా వంటింట్లో బానిసలుగా ఉన్న కాలంలో ధర్మ శాస్త్రాన్ని ధిక్కరించి మహిళలకు చదువు నేర్పి హక్కు కోసం నిలబడే వీరవనితలను తీర్చిదిద్దిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని తెలిపారు.



కాసిపేటలో..

స్త్రీలకు విద్య హక్కు కోసం సతి సహగమనపు దుర్మార్గమైన చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఉద్యమ సేనాని అన్నారు. స్త్రీలను సమీకరించి చదువు నేర్పి స్త్రీ స్వయంగా ఆత్మగౌరవంతో నిలబడే జ్ఞానాన్ని అందించిన జ్ఞాన జ్యోతి, వీర వనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన నాయకులు రాచర్ల సురేష్, మారపల్లి రాజయ్య, ఏల్లసాని అజయ్, ఐలవేని సాగర్, ఏల్లసాని, విజయ్ పాల్గొన్నారు.

హాజీపూర్ : మంచిర్యాల మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మికుల సంఘం ఆధ్వర్యంలో చదువుల తల్లీ సావిత్రి బాయి పూలే 193లో జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం సిద్దార్థ రాంమ్మూర్తి, మున్సిపాలిటీ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం గౌరవాధ్యక్షుడు దేవి సత్య మాట్లాడుతూ భారతదేశంలో తొలి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అన్నారు. మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం, ఆడపిల్లల చదువు కోసం కృషి చేసిన మహిళా మణిపూస భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహా యోధురాలు సావిత్రిబాయి పూలే సమాజంలో వేళ్లూనుకుపోయిన దురాచారాలను, సంప్రదాయాల పేరుతో మహిళల అభ్యున్నతిని నీరుగార్చుతుంటే ఆడది అంటే అబల కాదు సబల అని నిరూపించిన ధీశాలి పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ అంబేద్కర్ భవన్ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు దుర్గం స్వామి, మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సంఘం ఉపాధ్యక్షుడు అవునూరి లింగయ్య, జనరల్ సెక్రటరీ అవునూరి గోపాల్, చిన్న, లింగయ్య, సారయ్య, రాజన్న, సత్యం, సదయ్య, నక్క రాజం, రాములు పాల్గొన్నారు.

నస్పూర్ : నేటితరం యువత సావిత్రి బాయి పూలె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాగం శ్రీకాంత్, మిట్టపల్లి తిరుపతి అన్నారు. బుధవారం మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి 193వ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాగం శ్రీకాంత్, మిట్టపల్లి తిరుపతి, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, ఉపాధ్యాయులు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్‌తో కలిసి పూలె చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, ఉపరితల గనిలో జక్కుల సుధీర్ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరికీ ఆదర్శంగా నిలిచిందని, అందరికీ విద్య



హాజీపూర్‌లో..

అందించాలని ఉద్యమం చేసిన వారిలో ఒకరిని వారిని ఆదర్శంగా తీసుకుని ఎంతో మంది మహిళలు చదువుకున్నారని తెలిపారు.

కాసిపేట : మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్ము బాపు, సలహాదారులు మద్దినేని చిన్న భీమయ్య ప్రిన్సిపాల్ సరిత పాల్గొన్నారు. ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రి భాయి పూలే జయంతి సంధర్బంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కాసిపేట దిశ మోడల్ స్కూల్లో ఆదివాసీ సేన ఆధ్వర్యంలో నిర్వహించారు.



నస్పూర్‌లో..

ప్రజాపాలనలో నిజమైన లబ్ధిదారుల ఎంపిక



నవతెలంగాణ-తాండూర్

ప్రజా పాలనలో ఆరు గారంటీల అమలు కోసం నిజమైన లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తహసీల్దార్ రోహిత్ అన్నారు. బుధవారం కాసిపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాసిపేట సర్పంచ్ అప్ప రమేశ్ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజా పాలన ద్వారా గ్రామ సభ లు నిర్వహించి లబ్ది దారుల ఎంపిక చేపట్టిందని తెలిపారు. గ్రామ సభల ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రజలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీ పూసాల ప్రణయ్ కుమార్, ఏఓ కిరణ్మయి, ఎంపీఓ సత్యనారాయణ, ఏఈ అప్పలనాయుడు, ఏపీఎం నందకుమార్, పంచాయితీ కార్యదర్శి సాయి తేజ, అంగన్‌వాడీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. కొత్తపెల్లి పంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ టీం సభ్యులతో గ్రామ సభ నిర్వహించారు. ప్రజలనుండి 6 పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలోసర్పంచ్ వేల్పుల రజిత, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ ఏఈ ప్రభాకర్ పంచాయతీకార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

6 వరకు అభయహస్తం దరఖాస్తులను స్వీకరిస్తాం

నవతెలంగాణ-జన్నారం

ఈ నెల ఆరవ తేది వరకు అభయహస్తం 6 గ్యారంటీ స్కీములు దరఖాస్తులను స్వీకరిస్తామని తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీఓ అరుణ రాణి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేట, లింగయ్య పల్లె గ్రామాలలో వేరువేరుగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఈ నెల 6 వరకు, దరఖాస్తులను సమర్పించవచ్చన్నారు. దరఖాస్తుదారులు తన దరఖాస్తు ఫారంతో రేషన్ కార్డ్ ఆధార్ కార్డు మాత్రమే సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్ ఎంపీ ఈఓ రమేష్, లింగయ్య, పల్లె సర్పంచ్ బోర్లకుంట లావణ్య రాజలింగు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం

- జడ్పీటీసీ గడ్డం నాగరాణి త్రిమూర్తి

నవతెలంగాణ-దండేపల్లి

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధికి పాటుపడతామని దండేపల్లి జడీటీసీ గడ్డం నాగరాణి త్రిమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని తాళ్లపేట గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమానికి హాజరై దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తామని అన్నారు. అందరి దరఖాస్తుల స్వీకరిస్తామని ఎవరు కూడా ఆందోళన చెంది వద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, గ్రామ సర్పంచ్ కురిసింగ కళావతి, ఎంపీటీసీ కందుల హేమలత సతీష్, ఉప సర్పంచ్ పుట్టపాక తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, ఎంపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడి నియామకం

నవతెలంగాణ-కాసిపేట

యూత్ కాంగ్రెస్ కాసిపేట గ్రామ అధ్యక్షుడిగా చిన్నాలి మధు కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. ఆయనకు బుధవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కనుకుల రాకేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల కష్ణ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నాలి మధుకుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను కాసిపేట గ్రామ యూత్ అధ్యక్షులుగా నియమించిన మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ, మంచిర్యాల శాసనసభ సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, యూత్ కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సంపత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి అసెంబ్లీ అధ్యక్షులు మహేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త రమేష్, నందికొండ శ్రీధర్, బన్న శ్రీను, వేముల నరేష్, కోడూరి విద్యాసాగర్, నవీన్, రంగ స్వరాజ్, అభి, విజయ్ పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న స్నేహితులు



నవతెలంగాణ-నస్పూర్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించినటువంటి తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక భరోసా ఇచ్చి బాల్య మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. సీసీసీ సింగరేణి పాఠశాల 1998-99 చిన్ననాటి మిత్రులు గత నెల 20వ తేదీన రోడ్డు ప్రమాదంలో మరణించినటువంటి డబ్బు సమ్మయ్య అలియాస్ శ్రీరాముల సమ్మయ్య మరణించిన విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు వారి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వాలని నిర్ణయించుకొని వారందరూ కలిసి రూ.75 వేల జమచేసి వారి కుటుంబానికి చెక్కు రూపంలో బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు సిహెచ్.శంకర్, గోసిక మనోజ్ కుమార్, బి.గంగయ్య, పాదం రవి, పి.అశోక్, ఐ.మధుకర్, ఈ. విజయ్, గుండ అశోక్, మంగ, మంజుల, శారద పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు ఈ అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నామని పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ సదయ్య పంతాటి ఆధ్వర్యంలో జాగృతి దివాస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఎస్ఆర్ కె.పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్, మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న సైబర్ నేరాలు, సైబర్ క్రైమ్స్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్, ఫ్రాడ్ లోన్ యాప్, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ గురించి, సైబర్‌క్రైం.జీఓవీ.ఇన్ వెబ్ సైట్, ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ప్రాధాన్యతపై వివరించారు. ఆన్‌లైన్ మోసాలను అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సుపరిపాలన సాగించేందుకే 'ప్రజాపాలన'

- చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి



నవతెలంగాణ-జైపూర్

కాంగ్రెస్ ప్రభుత్వ పప్రజలకు సుపరిపాలన అందించేందుకే 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని చేపట్టిందని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మండల పరిధి పౌనూర్, బేజ్జాల గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యాన్ని గుర్తించి మార్పులు కోరుకున్న తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఆయన అన్నారు. ప్రజల నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం పని చేయాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి గ్రామాల వారిగా అధికారులతో ప్రజలను మమేకం చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించిన నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు. కాలేశ్వరం బ్యాక్ వాటర్ ఇబ్బందులను తొలగించేందుకు రూ.600 కోట్లతో కరకట్ట కట్టించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 850 మెగావాట్ల మూడవ యూనిట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇంటింటికి నీరు అందించేందుకు అధికారులను ఇప్పటికే ఆదేశించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అర్హులందరికీ అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కలెక్టర్ సంతోష్, డీఆర్డీఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి రమేష్ కుమార్, స్థానిక తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ సత్యనారాయణ, సర్పంచ్‌లు సారయ్య, జయ్‌పాల్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ ఫయాజ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామ సభలు

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్, గట్రాంపల్లి, వెంకటాపూర్ గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలను నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాల్లో ఎంపీడీ ఎంఏ అలీం, తహసీల్దార్ భోజన్న, డీటీ మానిక్రావు, ఎంపీఓ నాగరాజు, ఏపీఎం వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం రాథోడ్ రమేశ్, సుధాకర్ నాయక్, ఆరలు సులోచన, శ్వేతరెడ్డి పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-జన్నారం

జై జవాన్ జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వృదులకు, నిరాశ్రయులకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జై జవాన్ జై కిసాన్ ఫౌండేషన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మంద రాజేష్ మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలు నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగానే ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ సహకారంతో చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున వృద్ధులకు, నిరాశ్రయులకు ఈ రోజు దుప్పట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో జన్నారంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జంగం సంతోష్, జంగం రవి, మల్కా సాయికృష్ణ, రాహుల్, జీవన్, స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సింగరేణిని అగ్రగామి సంస్థగా నిలుపుతా

- రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని కొత్త గనులు
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్


నవతెలంగాణ-నస్పూర్



తెలంగాణ రాష్ట్రానికే తలమానికగా నిలిచే సింగరేణి సంస్థను దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలిపేందుకు తనవంతు కృషి చేస్తానని సింగరేణి సీఎండీగా భాద్యతలు చేపట్టిన ఎన్.బలరామ్ అన్నారు. బుధవారం సింగరేణి భవన్‌లో అధికారిక బాధ్యతలు చేపట్టిన అనంతరం సీఎండీగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశం మేరకు సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామి సంస్థగా నిలపడానికి కషి చేస్తామని, కొత్త గనులను ప్రారంభించుకోవడంతోపాటు థర్మల్, సోలార్ విద్యుత్‌ను మరింత విస్తరింపజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలన్నింటికీ గరిష్ట విద్యుత్ వినియోగం ఉన్న సమయంలో కూడా ఏ మాత్రం బొగ్గు కొరత లేకుండా సరఫరా చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేయనున్నామని, అలాగే రక్షణ పట్ల మరింత శ్రద్ధ వహిస్తూ ఖర్చుకు వెనకాడకుండా చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు సమీప గ్రామాల అభివృద్ధిని కూడా ప్రాధాన్యత గల అంశంగా పరిగణిస్తూ సామాజిక కార్యక్రమాలను విస్తృతపరచనున్నట్లు వివరించారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే గుర్తించి భర్తీ చేస్తామన్నారు. సింగరేణి ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలంటే ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-జన్నారం



మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మాదాడి సరోజన రవీందర్రావు అధ్యక్షతన బుధవారం నిర్వహించాల్సిన ఉండగా కోరం లేక వాయిదా వేశారు. 11 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం ఒంటిగంటవరకు ఎవరు రాక పోవడంతో ఎంపీడీఓ అరుణారాణి కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. జన్నారం ఎంపీటీసీ మమ్మద్ రియాజుద్దీన్, రోటి గూడ ఎంపీటీసీ కొత్తమ్ శంకరయ్య ఇద్దరు మాత్రమే సమావేశానికి హజరయ్యారు. తిరిగి సర్వసభ్య సమావేశాన్ని సంక్రాంతి పండగ తర్వాత నిర్వహిస్తామని తెలిపారు. తహసీల్దార్ వేణుగోపాల్, ఎంఈఓ విజయ్ కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
గురువారం | జనవరి 04, 2024 | www.navatelangana.com

వసతి గృహాల్లోని సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఉట్నూర్



జిల్లా వ్యాప్తంగా గిరిజన వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ అన్నారు. బుధవారం డిప్యూటీ డైరెక్టర్ దిలీప్ కుమార్‌ని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, కాస్మోటిక్స్ అందించాలన్నారు. మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో విద్యార్థులకు దుప్పట్లు అందించాలని కోరారు. ఉట్నూర్‌లోని డిగ్రీ కళాశాలకు ప్రహరీ, మరుగుదొడ్లకు మరమ్మత్తులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆత్రం సక్కు, నగేష్ ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఉట్నూర్



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకువచ్చారు. తనపై నమ్మకంతో గెలిపించిన నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి సహకారం అందించాలని సీఎంను కోరారు. అదే విధంగా ఇతర సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వెడ్మబొజ్జు తెలిపారు. ఆయన వెంట టీపీసీసీ జనరల్ సెక్రటరీ సత్తు మల్లేష్ ఉన్నారు.

ఆదిలాబాద్ ఎస్పీగా గౌస్ ఆలం

- నిర్మల్ ఎస్పీగా జానకి షర్మిల
- ఉదయ్ కుమార్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ బదిలీ

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి



ఆదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీగా గౌస్ ఆలంను నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ములుగు జిల్లా ఎస్పీగా పనిచేసిన ఆలంను ఆదిలాబాద్ ఎస్పీగా నియమించింది. జిల్లాలో రెండేండ్లు గా పనిచేసిన డి.ఉదయ్ కుమార్‌రెడ్డిని ట్రాన్స్‌కో ఎస్పీ ప్రభుత్వం బదిలీ చేసింది. మరో పక్క నిర్మల్ జిల్లా ఎస్పీగా పనిచేసిన ప్రవీణ్ కుమార్‌ని హైదరాబాద్ ఎల్బీ నగర్ డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ఆయన స్థానంలో తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేసిన జానకి షర్మిలను నియమించింది.

బస్సుల కొరతతో ఆదర్శ విద్యార్థుల ఇబ్బందులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

బస్సుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఉదయం, సాయంత్రం పాఠశాల వేళల్లో బస్సులు ఉండడం లేదని, హైవేపై పాఠశాల ఉండడంతో వచ్చే బస్సులు రద్దీతో వస్తున్నాయన్నారు. దీంతో విద్యార్థులు ఎక్కలేని పరిస్థితి వస్తుందని తెలిపారు. బుధవారం సాయంత్రం 7 గంటలైనప్పటికీ విద్యార్థులకు బస్సులు లేవని రోడ్డుపై బస్సుల కోసం ఎదురుచూడాల్సి వచ్చిందన్నారు. దూర ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ఫలితం లేదన్నారు. స్పందించి పాఠశాల సమయంలో బస్సులు నడపాలని కోరారు. పాఠశాలలో 600 మంది విద్యార్థులు ఉండగా 200 మంది విద్యార్థులు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడుతున్నారని 600 మంది ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

- పీఆర్టీయూ జిల్లా గౌరవాధ్యక్షురాలు బండ శాంకరి



నవతెలంగాణ-కాసిపేట

సీపీఎస్‌ను రద్దు చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, పెండింగ్ బిల్లులు, జీపీఎఫ్ మంజూరు చేయాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా గౌరవాధ్యక్షురాలు బండ శాంకరి కోరారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను మండల అధ్యక్షుడు అన్నం రమణారెడ్డి అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీపీఎస్ రద్దు, 317 ఉపాధ్యాయులకు నెటీవ్ జిల్లాలకు బదిలీలు, స్పౌస్ బదిలీలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షుడు అన్నం రమణారెడ్డి, రాష్ట్ర నాయకులు జ్యోతి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు స్వామి, లళిత, వేణు, సికిందర్, రాజన్న పాల్గొన్నారు.

స్పెషల్ కలెక్టర్ సిడాం దత్తుకు సన్మానం



నవతెలంగాణ-నస్పూర్

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా యూనిట్ మంచిర్యాల అక్యుసేషన్, మంచిర్యాల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిడం దత్తును స్వగృహంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దాసరి వెంకటరమణ, అసోసియేషన్ సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగా బీమా కోరేగావ్ శౌర్య దివస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, కోశాధికారి లచ్చన్న, సభ్యులు నిమ్మతి అంజమ్మ జాదవ నూర్ సింగ్, అజ్మీర దిలేష్, దుమ్మని వరలక్ష్మి దేవి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఐ



నవతెలంగాణ-లక్సెట్టిపేట

నవతెలంగాణ తెలుగు దినపత్రిక రూపొందించిన 2024 నూతన క్యాలండర్ ను లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆర్.కృష్ణా ఆవిష్కరించారు. బుధవారం లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర ఎంతో కీలకం అని, ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా ఉంటూ, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకోని వెళ్తు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఎదురైనా పాత్రికేయుల చొరవతో వాటిని పరిష్కరించేందుకు వీలు ఉంటుందని తెలిపారు.

సావిత్రీబాయిపూలే సేవలు చిరస్మరణీయం

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా పూలే జయంతి వేడుకలు



ఆదిలాబాద్ అర్బన్: పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేస్తున్న మాలీ కులస్తులు

నవతెలంగాణ -ఆదిలాబాద్ అర్బన్

స్త్రీ విద్యకు నాంది పలికిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలోని పూలే దంపతుల విగ్రహాలకు సంఘం నాయకులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1848లో మహారాష్ట్రలోని పూణే నగరంలో పూలే దంపతులు స్త్రీల కోసం తొలి మహిళ పాఠశాలను ప్రారంభించి స్త్రీ విద్యకు నాంది పలికారన్నారు. పూలే దంపతుల సామాజిక సేవలను గుర్తించి భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే వారి జీవిత చరిత్రలను అన్ని పాఠ్యపుస్తకాల్లో ప్రచురించాలని కోరారు. అలాగే సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న శేండే, రాష్ట్ర కోశాధికారి సతీష్ గురుబులే, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, అడ్వకేట్ ఉమేష్ రావు ఢోలే, జిల్లా అధ్యక్షులు వాడగురే విజయ్, మాలి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ అంబేకర్, పట్టణ అధ్యక్షులు శ్రీను ఆచారి, మారుతి పెట్కులే పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిక్కాల దత్తు, కలల శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, పూలే దంపతులకు భారత రత్న అవార్డు ఇవ్వాలన్నారు.

ఆదిలాబాద్ టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగ్రామ్, ప్రతాప్ సింగ్, అనిత, జోత్స్న, సంతోష్ కుమార్, విజయకుమార్, రాజ్ కుమార్, వనిత, వెంకటేష్, జ్ఞానేశ్వర్, దుర్గా శేఖర్ పాల్గొన్నారు.

ఉట్నూర్ : తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో జూనియర్ రెసిడెన్షియల్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ఎస్ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంబ్లె ప్రజ్ఞశీల్ మాట్లాడుతూ సామాజిక అసమానతలు, మహిళా సాధికారత, బాలికల విద్యకు సావిత్రి బాయి పూలే కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుమలత, ఉట్నూర్ క్రికెట్ లీగ్ చైర్మెన్ దుర్వ మహేష్, ధావుల రమేష్, కొల్హారి స్వామి, కొత్తపల్లి మహేందర్, భుజంగ్ రావు పాల్గొన్నారు.

జైనథ్ : మండల కేంద్రంలో బుధవారం మాలి సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అధ్యక్షులు పరశురాం మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, ఆమె నిమ్న వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. సమాజంలో విద్యతోనే మార్పు తీసుకు రాగలమని భావించి బాలికల కోసం పాఠశాలను స్థాపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చౌదరి సందీప్, అన్నల అశోక్, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

తాంసి : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193వ జయంతిని బుధవారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తాంసి మండల కేంద్రంతో పాటు భీంపూర్ మండలంలోని పిప్పల్ కోటి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంపీడీఓ శ్రీనివాస్, గ్రామ ప్రముఖులు ఉపాధ్యాయులకు విద్యార్థులు, తాంసి మండల కేంద్రంలో మాలి యువజన సంఘం సభ్యులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలను చదువుపై ఆసక్తి చూపే విధంగా ఆమె మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా చేరి ఎందరో మహిళలను చదువుకునేటట్లు చేశారన్నారు. అనంతరం ఆయా పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు స్వప్న రత్న ప్రకాష్, గజానంద్, కళ్యాణి, ప్రభాకర్, మధుసూదన్, శ్రీనివాస్, మాలి సంఘం సభ్యులు అశోక్, పొచ్చన్న, ప్రిన్సిపాల్ సుదర్శన్ ఉన్నారు

తలమడుగు : సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సామాజిక కార్యకర్త, బ్లూ భీమ్ యూత్ అధ్యక్షుడు గొంటిముక్కుల ప్రేమేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే 193వ జయంతి వేడుకలను బ్లూ భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో సావిత్రి భాయి పూలే జయంతినీ పురస్కరించుకొని వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బ్లూ బీమ్ యూత్ సభ్యులు బహుమతులను అందజేశారు. ప్రతి ఒక్కరు జ్యోతిబాపూలే సావిత్రి పూలే చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎలుగు రాజన్న, ఎస్ఎంసీ చైర్మెన్ నేతుల గంగన్న, దీలిప్, వసిం, నిఖిల్ రెడ్డి, యూత్ సభ్యులు శేకర్, ప్రశాంత్, రాజు, సందీప్, జైపాల్, వంశీ, వినయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నార్నూర్ : భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కళాశాలలో జయంతిని పురస్కరించుకుని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో తొలి మహిళా తొలి ఉపాధ్యాయురాలిగా చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.బాలాజీ, అధ్యాపకులు కే.వెంకటరమణ, చదల నరేష్, సీహెచ్ రుక్మిణి ఉన్నారు.









హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేయాలి

- కలెక్టరేట్ ఎదుట అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి ధర్నా
- అరెస్ట్ చేయకుంటే.. 6న బంద్‌కు పిలుపు



కలెక్టరేట్ ప్రధాన గేటు ఎదుట బైటాయించిన పోరాట సమితి నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇటీవల మావలలో జరిగిన దళిత యువకునిపై హత్యయత్నం కేసులో ప్రధాన నిందితులను అరెస్టు చేయాలని అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట పలు దళిత సంఘాలను కలుపుకొని సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ నిందితులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ దళితులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని మండిపడ్డారు. ఇటీవల మావల గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎంబడివార్ వంశీపై హత్యయత్నం కేసులో ఏ-3 నుంచి ఏ-5 వరకు ఉన్న నిందితులను పోలీసులు అరెస్టు చేశారన్నారు. కానీ ఇప్పటి వరకు ప్రధాన నిందితులైన ఏ-1, ఏ-2లను మాత్రం పట్టుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల తత్సారం కారణంగా నిందితులు బయట తిరుగుతున్నారని ఆరోపించారు. రెండు రోజుల్లోగా ప్రధాన నిధింతులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 6న ఆదిలాబాద్ బంద్‌కు పిలుపిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన గేటు ఎదుట బైటాయించి రాస్తారోకో చేపట్టారు. హత్యయత్నానికి పాల్పడ్డ కౌన్సలర్ ఉష్కం రఘుపతిని అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు. కౌన్సలర్ పదవి నుండి తొలగించాలన్నారు. కలెక్టర్ వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని పట్టుబట్టారు.

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత..

అనంతరం ఆందోళనకారుల జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి వచ్చారు. రఘుపతిని పోలీసులు అరెస్ట్ చేయడం లేదని 15 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు పట్టుకోలేదని ఆందోళన కారులు ఆరోపించారు. హత్యయత్నానికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేయాలని లేనిపక్షంలో సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. న్యాయం జరిగేలా చూస్తామని చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హామినివ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమలో పోరాట సమితి నాయకులు అల్లూరి భూమన్న, నవీన్, నిమ్మల ప్రశాంత్, మేకల మల్లన్న, మొట్టె కిరణ్, రాజన్న, నల్ల రాజేశ్వర్, అగ్గిమల్ల గణేష్, శోభాతాయి తుల్జాపూరే పాల్గొన్నారు.

రైతుల రుణ వివరాలు రాష్ట్ర కమిటీకి సిఫార్సు

- కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పంటల దిగుబడి ఆధారంగా రైతులకు అందించే రుణలపై చర్చించి రాష్ట్రస్థాయి కమిటీకి సిఫార్సు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో వచ్చే ఆర్థిక సంవత్సరం స్కెల్ ఆఫ్ ఫైనాన్స్‌పై అనుసరించాల్సిన అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పత్తి, సోయా బీన్, వరి, జొన్న వంటి పంటల సాగుకు అయ్యే వ్యయల దిగుబడి ఆధారంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాలు మంజూరు చేస్తామన్నారు. బ్యాంకుల నుండి పంట రుణాల మంజూరుకై ఆయా పంటల పరిమాణంపై చర్చించి రాష్ట్రస్థాయి కమిటీకి సిఫార్సు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సహకార బ్యాంకు సీఈఓ శ్రీధర్ రెడ్డి, జిల్లాల సహకార శాఖ అధికారులు మోహన్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు పుల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్లు, నాబార్డ్ డీడీఎంలు, రైతులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధి కోసం పీఎం జన్‌మన్ యోజన పథకం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, పక్కన పీఓ

మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్‌మన్ యోజన) పథకం ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీఎం జన్‌మన్ యోజన పథకం అమలుపై గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ బి. శివనంద్, ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పాయ్‌లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన తెగల్లో అత్యంత వెనుకబడిన తెగలున్నాయని, వారందరి అభివృద్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం పీఎం జన్‌మన్ యోజన పథకాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లాలోని పీవీటీజీ ఆవాసాల్లో వివిధ పథకాలను మిషన్ మోడ్‌లో పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2023-24 నుంచి 2025-26 వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు కేంద్రం నిధులు కేటాయించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా పక్కా ఇండ్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఆరోగ్య పరిరక్షణ, నిరంతర నీటి సౌకర్యం, ప్రతి ఇంటికీ విద్యుత్, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, మల్టీపర్పస్ కేంద్రాలు, సోలార్ వీధి దీపాలు, మొబైల్ టవర్లు, ఒకేషనల్ విద్యా కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆధార్, ఓటర్ నమోదుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 15న ఉట్నూర్ ఐటీడీఏలో పీఎం- జన్‌మన్ యోజన పథకం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయనున్నామని తెలిపారు. వెనకబడిన తెగల అభివృద్ధి కోసం కేంద్రం అమలు చేస్తున్న ఈ పథకాన్ని ప్రతి గూడెం వరకు తీసుకెళ్లాలని సూచించారు. ఆదివాసులకు ఈ పథకంపై అవగాహన కల్పించేల అధికారులు క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అదే విధంగా ఉట్నూర్‌లో నిర్వహించే సమావేశానికి ఆదివాసులకు తెలియజేయాలని ఆదేశించారు. ముందస్తుగా వారి స్థితి గతులను తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్త, శ్యామలాదేవి, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్, జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్యారోగ్య అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిధుల మళ్లింపుపై సీబీఐ విచారణ చేపట్టాలి



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణిలో జరిగిన ఆర్థిక కుంభకోణాలు, నిధుల మళ్లింపుపై సీబీఐ విచారణ చేపట్టాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, స్టాండరైజేషన్ కమిటీ సభ్యుడు యాదగిరి సత్తయ్య కోరారు. బుధవారం సింగరేణి సీఎండీగా బలరాం ఎన్నిక కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ బీఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏరియా కార్యదర్శి నాతాడు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన సంబురాలు నిర్వహించారు. అనంతరం యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ హయంలో గత తొమ్మిది సంవత్సరాలు చట్ట వ్యతిరేకంగా సింగరేణి పరిశ్రమలో విచ్చలవిడిగా పెరిగిన రాజకీయ జోక్యంతో నిధుల దుర్వినియోగం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయ వ్యవస్థ గెలిచిందని అందుకే సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి టపాకులు పేల్చి సంబరాలు చేసుకున్నారని తెలిపారు. 9 సంవత్సరాల కాలంలో జరిగిన అవినీతి కోల్ ట్రాన్స్ పోర్ట్, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో మట్టి వెలికితీత, కొనుగోలు విభాగంలో సీఎస్ఆర్, డీఎంఎఫ్టీ నిధుల దుర్వినియోగం, కుంభకోణాలపైన సీబీఐ ద్వారా దర్యాప్తు జరిపించి బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లంకి వసంతరావు, పాగిడి శ్రీకాంత్, మంద కమలాకర్, కాంపల్లి తిరుపతి, మంచాల రమేష్, మేడ వంశీకృష్ణ, మోహన్, రాజు పాల్గొన్నారు.